# ప్రభాకర్ కుటుంబానికి వ్యాపారవేత్తలు చేయూత

•ఆపదలో అండగా నిలిచిన రామకృష్ణ టాకీస్ వ్యాపారవేత్తలు
•ప్రభాకర్ కుటుంబానికి 57 వేల 700 రూపాయలు ఆర్థిక సాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్టిపిసి అన్నపూర్ణ కాలానికి చెందిన సుందరగిరి ప్రభాకర్ బార్బర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబానికి రామకృష్ణ టాకీస్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారవేత్తలు, దాతలు అండగా నిలిచారు. విరాళాల ద్వారా సేకరించిన ?52,700లో ?20,000 అంత్యక్రియలకు అందజేయగా, మిగిలిన ?32,700ను ప్రభాకర్ కుటుంబానికి సోమవారం దాతలు, వ్యాపారవేత్తల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సహకరించిన విఠల్ రావు, కుందరపు మల్లేష్, రాజేందర్, విఠల్, వాసు, పాషా, శశికుమార్, సదానందం, శ్రీను, కుమార్, రమేష్, రెహమాన్, సతీశ్, చిప్ప మల్లేష్ తదితరులకు కుటుంబ సభ్యులు, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## తండ్రి జ్ఞాపకార్థం ఇందుర్తి గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ

• బాల్ రెడ్డినీ అభినందించిన సర్పంచ్ నరేందర్, మండల అధ్యక్షుడు సురేష్



చిగురు మామిడి/ఆగస్టు 10,అక్షరం న్యూస్,
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ పంచాయతీకి చిట్యాల బాల్ రెడ్డి తన తండ్రి చిట్యాల పుల్లారెడ్డి జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి డెడ్ బాడీ ఫ్రీజర్ ను బహుకరించారు. గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు వారి పార్థివ దేహాలను భద్రపరుచుకోవడానికి పడుతున్న ఇబ్బందులను చూసి బాల్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతపుల నరేందర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని,మరియు వైకుంఠ రథం కొరకు కూడా ఎవరైనా దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా బాడీ ఫ్రీజర్ దాత చిట్యాల బాల్ రెడ్డిని సర్పంచ్,మరియు వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ ఉమ్మర్, అందే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి రాజు , రాజేందర్, చింతపూల సాయన్న, విశ్వపతి లింగమూర్తి, బుర్ర లక్ష్మణ్, అందే సదానందం, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వడ్డీరేట్ల తగ్గింపు




న్యూఢిల్లీ, ఆగస్టు 10: దేశీయ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్..రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 5 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఎంపిక చేసిన రుణాలకు మాత్రమే ఈ తగ్గింపు వర్తించనున్నదని, దీంతో రుణ గ్రహీతలకు ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్క రోజు, నెల రుణాలపై వడ్డీరేటు 8.05 శాతం నుంచి 8 శాతానికి దిగిరాగా, మూడు నెలల రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.15 శాతానికి తగ్గగా, ఆరు నెలల రుణాలపై రేటు 8.35 శాతం నుంచి 8.30 శాతానికి, ఏడాది రుణాలపై రేటు 8.45 శాతం నుంచి 8.40 శాతానికి తగ్గించినట్టు వెల్లడించింది. రెండేండ్ల కాలపరిమితి రుణాలపై వడ్డీరేటును యథాతథంగా 8.55 శాతంగా ఉంచింది. కానీ, మూడేండ్ల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.70 శాతం నుంచి 8.65 శాతానికి దించింది. తగ్గించిన వడ్డీరేట్లు ఇప్పటికే అమలులోకి వచ్చాయని తెలిపింది. దీంతో ఎంసీఎల్ఆర్ 8 శాతం నుంచి 8.65 శాతం మధ్యలోకి తగ్గాయి.

## డుకాటీ నయా స్పోర్ట్స్ బైకులు..

• ప్రారంభ ధర రూ.13.99 లక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10:
ప్రముఖ స్పోర్ట్స్ బైకుల తయారీ సంస్థ డుకాటీ..దేశీయ మార్కెట్లోకి మరో రెండు మాడళ్లను తీసుకొచ్చింది. మాన్‌స్టర్ 2026 వెర్షన్‌ను దేశీయ కస్టమర్లను దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేసినట్టు పేర్కొంది. ఆరు రకాల్లో లభించనున్న ఈ స్పోర్ట్స్ బైకు ప్రారంభ ధర రూ.13.99 లక్షలు కాగా, గరిష్ఠంగా 14.45 లక్షలుగా నిర్ణయించింది. 890 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్పోర్ట్స్ బైకులు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న డీలర్ల వద్ద లభించనున్నాయని కంపెనీ ఎండీ బిపుల్ చంద్ర తెలిపారు. వీ2 ట్విన్ సిలిండర్ ఇంజిన్‌తో తయారైన ఈ బైకులను యువతకు నచ్చే విధంగా డిజైన్ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌తోపాటు న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైలో రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయి.

# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల పై కదం తొక్కిన ఎర్ర దండు..







•ములకలపల్లి లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారో.
•మోడీ ప్రభుత్వంపై ఐక్య ఉద్యమాలు చేయాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి ఆగస్టు 10 /అక్షరం న్యూస్ –:
బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాల పై ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాపితంగా జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ములకలపల్లి ప్రధాన కూడలిలో ప్రధాన రహదారిపై భారీ రాస్తారో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.దేశంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ బడా పారిశ్రామిక పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తుందని అన్నారు.ఎరువుల బుకింగ్ యాప్ ను తీసుకువచ్చి దేశ రైతాంగాన్ని ఇబ్బందులు,కష్టాల్లోకి నెడుతుందని విమర్శించారు.ఎరువుల బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యుత్ కోతలు కారణంగా రైతులు పంటలు నష్టపోతున్నారు.విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు.దేశ రైతాంగ సమస్యలను పరిష్కారించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు.రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఆమోరికతో వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ దేశ ప్రజా సమస్యలు కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను గుత్తా పెట్టుబడిదారులకు అప్పజెప్పి దేశ ప్రజలకు అన్యాయం చేస్తుందని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికుల పొట్టను కొట్టే ప్రయత్నం చేస్తున్నా బిజెపి ప్రభుత్వ కుట్రను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బీజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.29 కార్మిక చట్టాల పరిరక్షణ కోసం కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు హరిస్తే చూస్తు ఊరుకునేది లేదని హెచ్చరించారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. రోడ్డుమీద ధర్నా నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీసులు తీసుకెళ్లడంతో అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామక్రిష్ణ,అఖిల భారత రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు, టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బ ధనలక్ష్మి, రైతు సంఘ మండల కార్యదర్శి యర్లగొర్ల రామారావు,ఏఐకెఎస్ మండల కార్యదర్శి వూకంటి రవికుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజ, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,గోపగాని లక్ష్మీనరసయ్య,బుగ్గా వెంకట నర్సమ్మ,గడ్డం వెంకటేశ్వర్లు, కుంజా రాంమూర్తి, కీసరి వెంకట్రావ్, సామిని, వినోద్, సైదమ్మ, కోర్సా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డుమీద ధర్నా నిర్వహిస్తున్న నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడంతో అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని స్టేషన్ ముందు డిమాండ్ చేశారు.


# బహుజన్ సమాజ్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 10/అక్షరం న్యూస్:
బహుజన్ సమాజ్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గం అధ్యక్షులు గిన్నారపు మహేందర్(ఉపసర్పంచ్-జూపాక) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ పల్లె ప్రశాంత్ గౌడ్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక అంశాలపై చర్చించారు.
ప్రధానంగా చర్చించిన అంశాలు:
1. లిసెక్టార్ కమిటీల నిర్మాణం:లి
నియోజకవర్గంలోని ప్రతి సెక్టార్‌లో పార్టీని బలోపేతం చేస్తూ, క్రియాశీలక కార్యకర్తలతో సెక్టార్ కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులతో నిర్ణయించారు. ప్రతి సెక్టార్‌లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా స్థానిక నాయకులు కార్యాచరణ రూపొందించలన్నారు.
2. లిరాజకీయ శిక్షణ తరగతులులి:
బహుజన ఉద్యమ సిద్ధాంతాలు, పార్టీ విధానాలు, రాజ్యాంగం, సామాజిక న్యాయం మరియు రాజకీయ చైతన్యంపై కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. శిక్షణ ద్వారా కార్యకర్తలను సిద్ధాంతపరంగా, రాజకీయంగా మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.
3. లిజెండా గద్దెల నిర్మాణంలి:
నియోజకవర్గంలోని గ్రామాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో బహుజన్ సమాజ్ పార్టీ జెండా గద్దెల నిర్మాణం చేపట్టి పార్టీ ఉనికిని ప్రజలకు తెలియజేసేలా కార్యక్రమాలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయడం ద్వారా బహుజన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీని కేవలం ఎన్నికల సమయంలో కాకుండా నిరంతరం ప్రజల మధ్య పనిచేసే బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేస్తూ బహుజన సమాజాన్ని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు.
హుజూరాబాద్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, బహుజనుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం నిరంతరం నిబద్ధతగల పార్టీ నాయకులు ఐక్యతగా పోరాటం చేయాలని నాయకులు కోరారు.ఈ సమావేశంలో లివిశిష్ట అతిథులు:లి దొడ్డే సమ్మయ్య, జోన్ ఇంచార్జ్.ప్రత్యేక అతిథులు: దొడ్డే శ్రీనివాస్ పార్లమెంట్ ఇంచార్జ్ కరీంనగర్. నల్లాల శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు కరీంనగర్.లిఅతిథులు:లి మంద సమ్మయ్య జిల్లా ఉపాధ్యక్షులుడా. అంబాల ప్రభాకర్ ,నియోజకవర్గ ఇంచార్జ్.వేల్పుల మల్లేష్ , నియోజకవర్గ ఇంచార్జ్.కండె తిరుపతి , నియోజకవర్గ ఉపాధ్యక్షులు. పేరిక శ్రీనివాస్ , నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి.సీనియర్ నాయకులు ఎంపీ, ఎంఎల్ఏ కాంటెస్ట్ అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య .సీనియర్ నాయకులుఅచ్యుత్ , అజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వొడాఫోన్ ఐడియా నష్టం 3,754 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 10:
అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా నష్టాల పరంపర కొనసాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,754 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్నది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.6,611 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. గత త్రైమాసికంలో ఫైనాన్స్ చెల్లింపులకోసం రూ.5,120 కోట్ల నిధులు వెచ్చించింది. సమీక్షాకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 6 శాతం ఎగబాకి రూ.11,689 కోట్లకు చేరుకున్నట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థకు 19.31 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు.



## రోజ్ వాటర్‌తో చర్మ సంరక్షణ ఇలా.. ముఖం కాంతివంతంగా మారుతుంది..



రోజ్ వాటర్ (గులాబీ నీరు) అంటే గులాబీ రేకులను నీటిలో నానబెట్టి తయారు చేసే సువాసనభరితమైన సహజ ద్రావణం. భారతీయ ఇళ్లలో ఎన్నో ఏళ్లుగా దీనిని చర్మ సంరక్షణ కోసం ఉపయోగిస్తున్నారు. అయితే చర్మానికే కాకుండా కళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా రోజ్ వాటర్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దుమ్ము, కాలుష్యం వల్ల కళ్లకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే కళ్ల కోసం ప్రత్యేకంగా తయారైన, శుభ్రత ప్రమాణాలు పాటించిన రోజ్ వాటర్ మాత్రమే ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి. కళ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించడంలో రోజ్ వాటర్ ఉపయోగపడుతుంది. ఇందుకోసం రెండు టేబుల్ స్పూన్ల చల్లని పాలను, రెండు టేబుల్ స్పూన్ల చల్లని రోజ్ వాటర్‌తో కలిపి, ఆ మిశ్రమంలో దూదిని ముంచి కళ్ల కింద ఉంచాలి. సుమారు 20 నుంచి 25 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.


### కంప్యూటర్ ముందు ఎక్కువ సేపు కూర్చుంటే..

కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ముందు ఎక్కువసేపు పని చేయడం వల్ల కళ్లలో అలసట, ఒత్తిడి, స్వల్ప మంట వంటి సమస్యలు కనిపిస్తాయి. అలాంటి సమయంలో సాధారణ నీటిలో కొన్ని చుక్కల చల్లని రోజ్ వాటర్ కలిపి, కళ్లను మూసుకుని ఆ నీటితో ముఖం, కళ్ల చుట్టూ శుభ్రం చేసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా కళ్లలో అసౌకర్యం కలగడం సాధారణమే. అలాంటి పరిస్థితుల్లో రోజ్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల కళ్లలోని మలినాలు తొలగేందుకు కొంతవరకు సహాయపడుతుంది. అనంతరం చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మంచిది.

### కళ్లలో మంట, చిరాకు ఉంటే..

కళ్లలో మంట, చికాకు లేదా స్వల్ప ఇరిటేషన్ ఉన్నప్పుడు రోజ్ వాటర్ ఉపశమనం కలిగిస్తుంది. కొన్ని చుక్కల రోజ్ వాటర్ ఉపయోగించి కళ్లను కొద్దిసేపు మూసుకుని విశ్రాంతి తీసుకుంటే చల్లదనాన్ని అందించి అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే కళ్లలో నేరుగా ఏదైనా ద్రావణాన్ని వేయడానికి ముందు జాగ్రత్త అవసరం. కళ్ల కోసం ప్రత్యేకంగా తయారైన స్టెరైల్ రోజ్ వాటర్ మాత్రమే ఉపయోగించాలి. కళ్లలో తీవ్రమైన మంట, నొప్పి, ఎర్రబారడం లేదా చూపు మందగించడం వంటి లక్షణాలు ఉంటే స్వయంగా చికిత్స చేయకుండా వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

## పంచేంద్రియాల అభ్యాసం




మనం ప్రతిరోజూ ఎన్నో విషయాలు చూస్తుంటాం. కానీ, నిజంగా గమనిస్తున్నామా? పక్షుల కిలకిలారావాలు వింటున్నామా? పూల పరిమళాన్ని ఆస్వాదిస్తున్నామా? గాలి స్పర్శను అనుభవిస్తున్నామా?... ఓ సారి ఆలోచిస్తే వేగంగా మారుతున్న జీవనశైలిలో ఈ చిన్న అను భూతులన్నీ కనుమరుగై పోతున్నాయని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 'ఐదు ఇంద్రియాల అభ్యాసానికి' ఆదరణ పెరుగుతున్నది. ఈ పద్ధతి చాలా సరళమైనది. రోజులో ఐదు నిమిషాలు కేటాయిస్తే చాలు. ముందుగా మీ చుట్టూ కనిపిస్తున్న ఐదు వస్తువులను ప్రశాంతంగా గమనించండి. ఆ తర్వాత చేతితో తాకగల నాలుగు వస్తువుల స్పర్శను అనుభవించండి. తరువాత మూడు శబ్దాలను గుర్తించండి. రెండు పరిమళాలను ఆస్వాదించండి. చివరగా ఒక రుచిని ఆస్వాదిస్తూ దానిపై దృష్టి నిలపండి. ఈ క్రమం మన దృష్టిని గత జ్ఞాపకాల నుంచి, భవిష్యత్తు ఆందోళనల నుంచి తీసుకొచ్చి ప్రస్తుతం జరుగుతున్న అనుభవంపై నిలబెడుతుంది. ప్రత్యేకంగా కార్యాలయాల్లో ఎకువసేపు కంప్యూటర్ ముందు పనిచేసేవారు, నిరంతరం మొబైల్ వినియోగించే వారు, రోజంతా ఒత్తిడితో ఉండేవారు ఈ అభ్యాసాన్ని తమ దినచర్యలో చేర్చుకుంటున్నారు. దీనికి ప్రత్యేక పరికరాలు, ప్రత్యేక శిక్షణ అవసరం లేదు. పార్కులో కూర్చున్నా, ఇంటి బాలనీలో ఉన్నా, కార్యాలయంలో చిన్న విరామం దొరికినా చేయవచ్చు. ఈ ప్రక్రియ ఉద్దేశం సమస్యలను మాయం చేయడం కాదు. మనసు కుదురుగా ఉండనప్పుడు దానిని మళ్లీ ప్రస్తుత క్షణంలో నిలబెట్టడం. అందుకే దీనిని మానసిక విరామంగా కూడా చాలామంది అభివర్ణిస్తున్నారు. చిన్నపిల్లలు ప్రకృతిని ఆసక్తిగా గమనించినట్లు, మనమూ కాసేపు చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఐదు ఇంద్రియాలతో ఆస్వాదించాలనే ఆలోచనే ఈ పద్ధతి వెనుక ఉంది.

## ఇంట్లోనే ప్రొటీన్ పౌడర్



కండలు పెంచాలన్నా, కొవ్వును కరిగించాలన్నా తక్కువ కార్బోహైడ్రేట్‌లు, ఎక్కువ ప్రొటీన్‌లు ఉన్న ఆహారం తీసుకోవాలి. మార్కెట్లో ప్రొటీన్ పౌడర్లు, ఇతర ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా ఇంట్లోనే ప్రొటీన్ పౌడర్‌ని తయారు చేసుకోవచ్చు. అర కప్పు శనగపప్పు, అర కప్పు బాదాం, పావు కప్పు కాజు, పావు కప్పు గుమ్మడి గింజలు, రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలు లేదా చియా గింజలతో ప్రొటీన్ పౌడర్ తయారు చేసుకోవచ్చుతక్కువ ఖర్చుతో తేలికగానే ఈ ప్రొటీన్ పౌడర్ తయారవుతుంది. ఈ గింజలు, విత్తనాలను వేర్వేరుగా పెనం మీద మూడు నుంచి నాలుగు నిమిషాలు వేయించాలి. చల్లబడ్డాక వాటిని మిక్సీలో పిండి చేయాలి. గాలి చొరబడని గాజు సీసాలో ఈ ప్రొటీన్ పిండిని నిల్వ చేసుకోవాలి. ఒకటీ రెండు వారాలపాటు వాడుకోవచ్చు. ఇలా చేస్తే డబ్బులు ఆదా అవుతాయి. రుచి కోసం కలిపే రసాయనాల నుంచి తప్పించుకోవచ్చు. కిడ్నీలను కాపాడుకోవచ్చు.

## నిద్రలేమి సమస్య ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవే..

### హాయిగా నిద్రించవచ్చు..

ఆరోగ్యంగా ఉండడానికి తగినంత నిద్ర ఎంతో అవసరం. అయితే వృత్తిపరమైన ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, శారీరక శ్రమ తక్కువగా ఉండే జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో చాలామందిలో నిద్ర విధానం దెబ్బతింటోంది. సాధారణంగా రోజుకు 8 గంటల నిద్ర ఆరోగ్యానికి మంచిదిగా వైద్యులు చెబుతుంటారు. కానీ ప్రస్తుత జీవనశైలిలో ప్రతిరోజూ 8 గంటలు నిద్రపోవడం చాలామందికి సాధ్యం కావడం లేదు. తగినంత నిద్ర లేకపోవడం లేదా నిద్ర సమయాల్లో తరచూ మార్పులు రావడం వల్ల స్వల్పకాలికంగానే కాకుండా దీర్ఘకాలంలోనూ ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. చిరాకు, ఏకాగ్రత తగ్గడం, మెదడు పనితీరుపై ప్రభావం, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్‌కు కూడా దారితీస్తోంది. రాత్రి పడుకునే ముందు ఎక్కువగా తినడం లేదా పడుకునే సమయానికి చాలా దగ్గరగా భోజనం చేయడం వల్ల గుండెల్లో మంట, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. దీంతో నిద్రపోవడం కష్టంగా మారుతుంది. అందువల్ల రాత్రివేళ పడుకునే ముందు అతిగా తినడం, మధ్యలో అనవసరంగా స్నాక్స్ తీసుకోవడం వంటివి తగ్గించుకోవాలి.

### క్రమబద్ధమైన అలవాటు ముఖ్యం..

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం వంటి క్రమబద్ధమైన నిద్ర అలవాటును పాటించడం కూడా ముఖ్యమే. వారాంతాల్లో కూడా నిద్ర సమయాన్ని ఎక్కువగా మార్చకుండా చూసుకోవడం వల్ల శరీరంలోని జీవ గడియారం క్రమబద్ధంగా పనిచేయడానికి సహాయపడుతుంది. శరీరానికి ఒక సహజమైన జీవ గడియారం ఉంటుంది. అది సక్రమంగా పనిచేస్తే రాత్రి నిద్రపోవడం, నిద్రను కొనసాగించడం సులభమవుతుంది.



శారీరక శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చునే జీవనశైలి కూడా నిద్రపై ప్రభావం చూపిస్తుంది. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడం వల్ల రాత్రివేళ మెరుగైన నిద్ర పొందేందుకు సహాయ పడుతుంది. వ్యాయామం తీవ్రంగా ఉండాల్సిన అవసరం లేదు, తేలికపాటి శారీరక కార్యకలాపాలు కూడా నిద్రకు ఉపయోగపడతాయి. రాత్రివేళ మద్యం, సిగరెట్లు, కెఫీన్ వంటి వాటిని తీసుకోవడం నిద్రకు అంతరాయం కలిగిస్తాయి. అలాగే పడుకునే సమయానికి దగ్గరగా ఎక్కువగా లేదా మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం కూడా నిద్రపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాబట్టి రాత్రి భోజనాన్ని తేలికగా, పడుకునే సమయానికి కొంత ముందుగానే ముగించడం మంచిది.

### పాలలో ఇవి కలిపి తాగితే..

పడకపై నిద్రపోవడం తప్ప ఇతర పనులు చేయడం కూడా నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. పుస్తకం చదవడం, మొబైల్ స్క్రీన్ చూడటం లేదా ఇతర పనులు చేయడం వంటి అలవాట్లు పడకను నిద్ర కోసం ఉపయోగించే ప్రదేశంగా మెదడు గుర్తించకుండా చేస్తుంది. అందువల్ల ఇలాంటి పనులు చేయాల్సి వస్తే మరో గదిలో పూర్తి చేసి, నిద్రపోయే సమయంలో మాత్రమే పడకపైకి వెళ్లడం మంచిది. నిద్ర సమస్యలు లేదా స్వల్ప స్థాయి నిద్రలేమి ఉన్నవారు ఆయుర్వేదంలో సూచించే కొన్ని ఆహార పద్ధతులను కూడా ప్రయత్నించవచ్చు. పడుకునే ముందు గోరువెచ్చని పాలలో చిటికెడు జాజికాయ, కొద్దిగా యాలకులు, మెత్తగా చేసిన బాదం కలిపి తీసుకోవడం మేలు చేస్తుంది. అలాగే పాలు, నీరు, తాజా వెల్లుల్లి కలిపి మరిగించి తయారు చేసిన వెల్లుల్లి పాలను తీసుకోవచ్చు. ఒక కప్పు పాలకు పావు కప్పు నీరు, ఒక వెల్లుల్లి రెబ్బను కలిపి మరిగించి, ద్రవం ఒక కప్పు పరిమాణంలో మిగిలిన తర్వాత తీసుకోవాలి.

### చెర్రీలు..

చెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం కూడా మంచి నిద్రకు సహాయపడుతుంది. అలాగే ఒక కప్పు తాజా టమాటా రసంలో రెండు టీస్పూన్ల చక్కెర, చిటికెడు జాజికాయ కలిపి సాయంత్రం 4 నుంచి 5 గంటల సమయంలో తీసుకుని, రాత్రి భోజనాన్ని ముందుగానే ముగించాలి. నిద్రను మెరుగుపరచుకోవడానికి బ్రాహ్మి, అశ్వగంధ, శంఖపుష్పి, జటమాంసి వంటి కొన్ని మూలికలను కూడా ఉపయోగించవచ్చు. అయితే నిద్ర సమస్యలు తరచూ కొనసాగుతున్నప్పుడు లేదా ఎక్కువకాలంగా నిద్రలేమితో బాధపడుతున్నప్పుడు స్వయంగా మూలికలు లేదా ఇతర చికిత్సలు ప్రారంభించకుండా నిపుణులను సంప్రదించడం మంచిది.

## చర్మానికి, శిరోజాలకు ఎంతో మేలు చేసే రైస్ బ్రాన్ ఆయిల్.. ఎలా ఉపయోగించాలంటే..

చర్మం, జుట్టు సంరక్షణ కోసం సహజ నూనెలను ఉపయోగించడం ఇటీవలి కాలంలో బాగా ప్రాచుర్యం పొందింది. చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా, తేమగా ఉంచడంలో కొన్ని సహజ నూనెలు ఉపయోగపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వంటల్లో, సలాడ్ డ్రెస్సింగ్‌గా ఉపయోగించే రైస్ బ్రాన్ ఆయిల్ కూడా చర్మం, జుట్టు సంరక్షణలో ఉపయోగపడే నూనెల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. బియ్యం గింజపై ఉండే బయటి పొరను రైస్ బ్రాన్ అంటారు. ఈ పొర నుంచి తీసే నూనెనే రైస్ బ్రాన్ ఆయిల్‌గా పిలుస్తారు. ఇందులో పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు, ఫ్లేవనాయిడ్లు వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

### తలకు మృదువుగా మసాజ్ చేస్తే..

రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉండటంతో జుట్టుకు పోషణ అందించడంలో సహాయ పడతాయి. ముఖ్యంగా చిట్లిపోయే లేదా గజిబిజిగా ఉండే జుట్టుకు ఈ నూనె ఉపయోగపడుతుంది. జుట్టు కడగడానికి ముందు రైస్ బ్రాన్ ఆయిల్‌తో తలకు మృదువుగా మసాజ్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ ఆరోగ్యంగా ఉండటానికి



సహాయపడతాయి. ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాల వల్ల చర్మం దెబ్బతినే అవకాశం ఉంటుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌ను చర్మంపై మృదువుగా మసాజ్ చేయడం వల్ల సూర్యకిరణాలు, కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలను కొంతవరకు తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే దీన్ని సహజమైన సన్‌స్క్రీన్‌గా ఉపయోగించవచ్చు. సూర్యరశ్మి నుంచి రక్షణ కోసం ప్రత్యేక సన్‌స్క్రీన్‌కు ఇది ప్రత్యామ్నాయం అని మాత్రం భావించకూడదు.

### మేకప్‌ను తీసేందుకు..

రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఉండే సహజ యాంటీ ఆక్సిడెంట్లు మేకప్‌ను తొలగించడంలో కూడా సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మంలోని పొరల్లోకి చొచ్చుకుపోయే లక్షణాన్ని కలిగి ఉండటంతో, మేకప్ తొలగించిన తర్వాత చర్మం మృదువుగా, తేమగా ఉండేందుకు ఉపయోగపడుతుంది. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణను అందించడంతోపాటు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు త్వరగా తెల్లబడే ప్రక్రియను ఆలస్యం చేయడంలోనూ రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. గోరువెచ్చని రైస్ బ్రాన్ ఆయిల్‌తో వారానికి రెండుసార్లు జుట్టుకు మసాజ్ చేయడం, షాంపూలో రెండు మూడు చుక్కల నూనె కలపడం వల్ల ప్రయోజనం పొందవచ్చు.

### కళ్ల సమస్యలకు..

కళ్ల కింద నల్లని వలయాలు, ఉబ్బినట్లు కనిపించే కళ్ల సమస్యతో బాధపడేవారికి కూడా రైస్ బ్రాన్ ఆయిల్ ఉపయోగపడుతుంది. కళ్ల చుట్టూ రక్త ప్రసరణను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. నూనెలో అధికంగా ఉండే స్టెరాల్స్ కళ్ల కింద చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో, డార్క్ సర్కిల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే చర్మం లేదా జుట్టుపై ఏదైనా సహజ నూనెను ఉపయోగించే ముందు, ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు, చిన్న ప్రాంతంలో పరీక్షించి చూడటం మంచిది. ఏదైనా అలర్జీ లేదా చర్మ సమస్య కనిపిస్తే ఉపయోగించడం ఆపి నిపుణులను సంప్రదించడం అవసరం.

## కొత్తగా ప్రచారం అవుతున్న వాల్యూమెట్రిక్స్ డైట్..

### ఏంటిది.. ఎలా ఫాలో అవ్వాలి..

బరువు తగ్గాలని చాలామంది డైట్ పేరుతో ఆహారాన్ని పూర్తిగా తగ్గించుకోవడం లేదా వింతైన డైట్లను అనుసరించడం చేస్తున్నారు. స్లీపింగ్ బ్యూటీ డైట్, బేబీ ఫుడ్ డైట్, ఐస్ డైట్, సిర్ట్‌ఫుడ్ డైట్, హోల్30 డైట్ వంటి వాటి తర్వాత ఇప్పుడు వాల్యూమెట్రిక్స్ డైట్ కూడా బరువు తగ్గించే విధానంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అయితే మిగతా కొన్ని డైట్లతో పోలిస్తే ఇది తక్కువ కేలరీలు, ఎక్కువ పరిమాణంలో ఉండే ఆహారాలను ఎంచుకోవడంపై దృష్టి పెడుతుంది. వాల్యూమెట్రిక్స్ డైట్‌లో తక్కువ కేలరీలు, ఎక్కువ నీరు లేదా పీచు పదార్థాలు ఉండే ఆహారాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఇలాంటి ఆహారాలు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయని ఈ విధానం చెబుతోంది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు వంటి సహజంగా తక్కువ కేలరీలు ఉండే ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం ఇందులో ముఖ్యమైన అంశం. ఈ డైట్ విధానాన్ని పోషకాహార నిపుణురాలు బార్బరా రోల్స్ అభివృద్ధి చేశారు. ఇందులో ఏ ఆహారాన్నీ పూర్తిగా నిషేధించరు. అయితే రోజుకు తీసుకోవాల్సిన కేలరీల పరిమితిని దృష్టిలో ఉంచుకుని ఆహారాన్ని ఎంచుకోవాలని సూచిస్తారు. అంటే నచ్చిన ఆహారాన్ని పూర్తిగా మానేయడం కంటే, తక్కువ కేలరీలు ఉండే ఆహారాలతో కడుపు నిండేలా చూసుకోవడం ఈ విధానం ప్రధాన



ఉద్దేశం.

### నాలుగు గ్రూపులుగా విభజన..

వాల్యూమెట్రిక్స్ డైట్‌లో ఆహారాలను నాలుగు గ్రూపులుగా విభజించారు. మొదటి గ్రూపులో పిండి పదార్థాలు తక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు, కొవ్వు లేని పాలు, బ్రోత్ ఆధారిత సూప్‌లు ఉంటాయి. రెండో గ్రూపులో పిండి పదార్థాలు ఉండే పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, బ్రేక్‌ఫాస్ట్ సీరియల్స్, తక్కువ కొవ్వు మాంసం, పప్పుధాన్యాలు వంటి ఆహారాలు ఉంటాయి. మూడో గ్రూపులో మాంసం, చీజ్, ఫ్రెంచ్ ఫ్రైస్, సలాడ్ డ్రెస్సింగ్, బ్రెడ్, ఐస్‌క్రీమ్, కేక్ వంటి వాటిని చేర్చారు. నాలుగో గ్రూపులో చిప్స్, చాక్లెట్ క్యాండీలు, కుకీలు, నట్స్, వెన్న, నూనె వంటి అధిక కేలరీలు ఉండే ఆహారాలు ఉంటాయి. ఇందులో మొదటి, రెండో గ్రూపులకు చెందిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. మూడో గ్రూపులోని ఆహారాలను పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. నాలుగో గ్రూపులోని ఆహారాలను వీలైనంత వరకు తగ్గించాలి. ఈ విధానంలో ప్రధానంగా తక్కువ కేలరీలున్న ఆహారాలను ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణలో ఉండి బరువు తగ్గే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఒక అధ్యయనంలో 97 మంది ఊబకాయం ఉన్న మహిళలను రెండు గ్రూపులుగా విభజించి పరిశీలించారు.

### వ్యాయామమూ ముఖ్యమే..

ఒక గ్రూపుకు తక్కువ కొవ్వు ఆహారం, మరో గ్రూపుకు పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇచ్చే తక్కువ కేలరీల సాంద్రత కలిగిన ఆహారం అందించారు. ఏడాది తర్వాత రెండు గ్రూపుల్లోనూ బరువు తగ్గినప్పటికీ, పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యం ఇచ్చిన గ్రూపులో సుమారు 14 పౌండ్ల బరువు తగ్గగా, మరో గ్రూపులో సుమారు 10 పౌండ్ల బరువు తగ్గినట్లు అధ్యయనం తెలిపింది. వాల్యూమెట్రిక్స్ డైట్‌లో ఆహారంతోపాటు వ్యాయామానికీ ప్రాధాన్యం ఉంటుంది. ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గేందుకు రోజుకు సుమారు 30 నుంచి 60 నిమిషాల వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. అయితే ఏదైనా డైట్ విధానాన్ని ప్రారంభించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, పోషక అవసరాలను పరిగణనలోకి తీసుకుని నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# 12వ వేతన ఒప్పందం కోసం కార్మికుల కదనభేరి

- కొత్తగూడెం జీఎం కార్యాలయం ముట్టడి.. ఐక్యంగా గర్జించిన కార్మిక సంఘాలు.
- వెంటనే వేతన కమిటీ ఏర్పాటు చేయాలని ఎఐటియుసి-- ఐ ఎన్ యు సి--సి ఐ టి యు డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 10 / అక్షరం న్యూస్ -:

12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ఎఐటియుసి-- ఐ ఎన్ యు సి--సి ఐ టి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా, ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది. పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చి కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జూలై 1, 2026 నుంచి 12వ వేతన కాల పరిమితి ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు వేతన కమిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్యమని సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన బొగ్గు పరిశ్రమను తమ శ్రమతో ముందుకు నడిపిస్తున్న కార్మికుల వేతనాల విషయంలో జాప్యం చేయడం అన్యాయమన్నారు. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలపై వెంటనే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.కార్మికుల శ్రమతో సంస్థలకు లాభాలు వస్తున్నప్పుడు వారి వేతనాల పెంపు విషయంలో కాలయాపన చేయడం సమర్థనీయం కాదన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ సంఘానికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను సాకుగా చూపిస్తూ 51 శాతం ఓట్లు రాని పరిస్థితిని చూపి వేతనాల పెంపు ప్రక్రియను వాయిదా వేయడం కార్మికుల హక్కులను హరించడమేనని నాయకులు పేర్కొన్నారు. కార్మిక సంఘాలను పక్కన పెట్టి వేతనాలు, హక్కులు, సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకొచ్చే విధానాలను ఐక్యంగా అడ్డుకుంటామని నాయకులు స్పష్టం చేశారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, కార్మిక హక్కులు, సంక్షేమ ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను సహించేది లేదన్నారు. కార్మికుల సహనాన్ని పరీక్షిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జీఎం కార్యాలయాన్ని ముట్టడించారు. కొత్తగూడెం ధర్నా--ముట్టడి కార్మిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని సంఘాల నాయకులు పేర్కొన్నారు. వేతనాల పెంపు విషయంలో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు. 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చల ప్రక్రియ ప్రారంభించే వరకు ఉద్యమం ఆగదని ఎఐటియుసి-- ఐ ఎన్ యు సి--సి ఐ టి నాయకులు స్పష్టం చేశారు. అవసరమైతే సింగరేణి వ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి,బ్రాంచ్ కార్యదర్శులు గట్టయ్య, రమణమూర్తి, ఉపాధ్యక్షులు కత్తర్ల రాములు, క్రిస్టోఫర్, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, బి.రాజేశ్వరరావు, జె.రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, అభిషేక్, కుమారస్వామి, సి ఐ టి యు అధ్యక్షులు మంద నర్సింహారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వెంకటేశ్వర్లు, రాజబాబు, రమేష్ బాబు పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.




# ప్రజా కార్మిక వెతిరెకి బీజేపీను ఓడించాలి కలవేనా శంకర్

ఓదెల పెద్దపల్లి ఆగస్టు 10 అక్షరం న్యూస్

ప్రచార యాత్ర భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రచార యాత్రలో భాగంగా ఓదెల మండలం లోని పోత్కపల్లి లో పెద్ద ఎత్తున కవులు కళాకారులు తో కలిసి మండల కోడం స్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్రంలో బిజెపి పాలన అస్తవ్యస్తంగా వటంతో సిపిఐ పార్టీ ప్రజా పోరాటాల వైపు ప్రజలను మమేకం చేసింది పాదయాత్రలు ప్రచార యాత్రలు కొనసాగిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీజిల్ పెట్రోల్ గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం వలన అన్ని వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆన్నారు. ఇవ్వాల స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయకుండా భారతదేశంలో రైతులకు ఏ విధంగా న్యాయం జరుగుతుందో బిజెపి ప్రభుత్వం చెప్పాలని అన్నారు. రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కూడా కల్పించలేకుండా పోతుందని వెంటనే చట్టబద్ధత కల్పించాలని న్నారు. రైతులు పొలంలో చల్లి ఎరువుల ధరలు ఒక బస్తాకు 800 రూపాయల నుండి 600 రూపాయల వరకు ధర.పెరిగిందని దానివలన రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి



అవుపడుతుందని న్నారు ఒకవైపు ఈ దేశానికి రైతు వెన్నుముకని రైతు ఏడిస్తేనే రాజ్యం ఏడుస్తుందని ప్రగల్బాలు చెప్పే నాయకులు ఇవాళ రైతు పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని న్నారు ఒకవైపు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించి కార్మికుల బ్రతుకులతో చలగాటాలాడుతుందని ఈ చట్టాల వలన కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగే విధంగా ఉన్నాయి తప్ప కార్మికులకు రైతులకు ఉపయోగపడే విధంగా లేవని న్నారు ఈ బీజేపీ ప్రభుత్వం వచ్చిన కానుండి అన్ని వర్గాల ప్రజలు కార్మికులు, రైతులు ఆందోళన చెందుతున్నారని న్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని అన్నారు సెప్టెంబర్ 1న లక్షలాది మంది తో డిల్లీ రామ్ లీలా మైదానంలో జరుగు భారీ బహిరంగ సభను పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో

జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం సహాయ కార్యదర్శి గోశిక మోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతం గోవర్ధన్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి ఎజ్జే రాజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య కే కనకరాజు మార్కాపూర్ సూర్య రమక్క ప్రీతం సాయి మండల కార్యదర్శి కోడం స్వామి సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ గ్రామ శాఖల కార్యదర్శులు సూత్రాల స్వామి సమ్మెట నాగేందర్ పల్లె గట్టయ్య తాళ్లపల్లి వెంకట్రాజు రంగు శంకరయ్య తుమ్మ సదయ్య పల్లె హర్ష సాయి తో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# అంబసత్రం సాగుదారులను గోసపెట్టొద్దు





- పంట రుణాలు, భరోసా రాక అంబసత్రం రైతుల అవస్థలు.
- పోడు, అంబసత్రం సాగుదారుల పట్టాల కోసమే మా పోరాటం.
- మండల రైతాంగానికి సీతారామ జలాలందించాలి.
- కార్పొరేట్ కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు పోరాడతాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
- లక్ష్మీదేవిపల్లి మండలంలో సిపిఐ జనచైతన్య యాత్రకు అపూర్వ స్పందన.

భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / ఆగస్టు 10 / అక్షరం న్యూస్ -: దశాబ్దాలుగా భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న అంబసత్రం భూముల పేద రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా పాలకులు గోసపెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కౌన్సిల్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగింది. సీతారాంపురం, లాలూ తండా, కోరుకొండ, హేమచంద్రాపురం తదితర గ్రామాల మీదుగా సాగిన యాత్రకు ప్రజలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సెంటర్లలో జరిగిన బహిరంగ సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ మండల పరిధిలోని 264 సర్వే నంబర్లోని ఐదు వేల ఎకరాల అంబసత్రం భూములను గిరిజన, గిరిజనేతర పేదలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. రికార్డుల్లో అనుభవదారులుగా ఉన్నప్పటికీ ఆ భూములపై చట్టబద్ధమైన హక్కులు లేవనే సాకుతో ప్రభుత్వం రైతు భరోసా నిలిపివేసిందని, బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు పెట్టుబడులు లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేందుకు అనుమతులు ఎందుకు నిరాకరిస్తున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే సాగుదారులకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని, నిర్మితమవుతున్న సీతారామ ఎత్తిపోతల జలాలను లక్ష్మీదేవిపల్లి మండల రైతాంగానికి సాగునీరుగా పారించి భూములను సస్యశ్యామలం చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాకంటక విధానాలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుడిపై భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని, కార్మిక చట్టాలను రద్దు చేసి శ్రమజీవుల పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాల చిచ్చుపెడుతున్న కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. టేకులపల్లిలో ఇల్లందు ఎమ్మెల్యే కొరం కనకయ్య యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరి వెంకటేశ్వర్లు మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కే కే ఫహీం, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, నిమ్మల రాంబాబు, కాటూరి రాము, జర్పుల ఉపేందర్, రత్నకుమారి, సర్పంచులు ఉపసర్పంచులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కొండెక్కుతున్న బంగారం..

## మరో రూ 2 వేలు పెరిగిన ధర

న్యూఢిల్లీ, ఆగస్టు 10: బంగారం ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం, రూపాయి మరింత బలహీనపడుతుండటంతో అతి విలువైన లోహాల ధరలు దూసుకుపోతున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర మరో రూ.2 వేలు ఎగబాకి రూ.1.56 లక్షలకు చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1.54 లక్షలుగా ఉన్నది. వరుసగా ఐదోరోజూ ధరలు పెరగడం విశేషమని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ దేశీయంగా ధరలు మాత్రం పుంజుకోవడం విశేషమని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ జతీన్ త్రివేది తెలిపారు. దీంతో ధరలు పుంజుకుంటున్న ప్రస్తుత తరుణంలో పెట్టుబడిదారులు వేచిచూసే దోరణి అవలంబిస్తున్నారని పేర్కొన్నారు.

### ఆగని వెండి పరుగులు

పసిడితోపాటు వెండి పరుగులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.5 వేలకు పైగా ఎగబాకింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి కిలో వెండి రూ.5,200 అధికమై రూ.2,40,000 పలికింది. గతవారాంతానికిగాను ధర రూ.2,34,800గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,335.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, వెండి 63.90 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా ద్రవ్యోల్బణ నివేదిక ఈ వారంలోనే విడుదల కానుండటంతో ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌నకు మొగ్గుచూపడం ధరలు ఏడు వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని లెమనన్ మార్కెట్స్ డెస్క్ రీసర్చ్ హెడ్ గౌరవ్ గార్గ్ తెలిపారు.

### రూపాయి పతనంతోనే...

దేశీయ కరెన్సీ విలువ మరింత బక్కచిక్కుతున్నది. దీంతో దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయి. ఇంధనం, బంగారం, ఇతర దిగమతు చేసుకునే ఆహార పదార్థాల కోసం అధికంగా నిధులు వెచ్చించాల్సి వస్తుండటంతో వీటి ధరలు రివ్వున ఎగుస్తున్నాయి.

# కుంటుపడిన గూడెం అభివృద్ధిని గాడిలో పెట్టింది సిపిఐనే





- క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకోం.
- ఇండ్లు, ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ సాధించేవరకు విశ్రమించం.
- అర్హులైన ప్రతి పేదకూ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించాలి.
- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిసంచాలి.
- పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం.
- కేంద్రం తీరు మార్చుకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.
- కొత్తగూడెం పట్టణంలో ఆటా..పాటలతో సాగిన ప్రజాచైతన్య యాత్ర.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఆగస్టు 10 / అక్షరం న్యూస్–: కుంటుపడిన కొత్తగూడెం ప్రాంత అభివృద్ధిని గాడిలో పెట్టింది ఒక్క సిపిఐ మాత్రమేనని, నియోజకవర్గ అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషికి ప్రభుత్వం సహరించాలని సిపిఐ జిల్లా





కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి కార్మికప్రాంతాల్లో కొనసాగింది. ఆటా–పాటలతో అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ యాత్రలో భాగంగా రైల్వే స్టేషన్ సెంటర్, ఎంజి రోడ్డు, సూర్య పాలస్ రోడ్, సింగరేణి హెడ్డాఫీస్, ఎసిబి నగర్, రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప సెంటర్లలో జరిగిన సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రసంగించారు. ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకునేది లేదని, పట్టాల జారీ ప్రక్రియ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దశాబ్దాలుగా నివాసముంటున్న రామవరం, సింగరేణి ప్రాంత ప్రజలకు తక్షణమే పొజేషన్ సర్టిఫికెట్లు జారీ యాజమాన్యపు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదకూ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో సాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం



వెంటనే నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులతో సింగరేణి ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంస్థపై పరోక్షంగా అద్దరపడిన కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లను యాజమాన్యం కూల్చివేసి నిర్వాసితులను చేసే కుట్రలు చేస్తోందని, ఈ విధానం మార్పుచుకోవాలని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, జెన్జి ఉద్యమం ద్వారానైనా కేంద్రం వుద్ధి తెచ్చుకోవాలని, తీరు మార్చుకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, సామాన్యులపై భారాలు మోపుతున్న పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని, రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, ఎస్ కే ఫహీం, ప్రజాసంఘాల నాయకులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, ప్రజాప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, సుధాకర్, మునిగడప పద్మ, శంకర్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, యూసుఫ్, గట్టయ్య, ఖయూమ్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేటలో కాంగ్రెస్‌కు భారీ షాక్

- -బీఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు.. మాజీ ఎమ్మెల్యే మెచ్చా సమక్షంలో చేరికలు
- -"కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయాం.. మళ్లీ కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నాం"

భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /ఆగస్టు 10/అక్షరం న్యూస్ :- అశ్వారావుపేట మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. కావడిగుండ్ల గ్రామాన్నికి చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### "కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయాం"

బీఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలను నమ్మి మోసపోయామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మెరుగ్గా జరిగాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

### గులాబీ జెండాతోనే పల్లెల అభివృద్ధి: మెచ్చా

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పల్లెలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ జెండా మళ్లీ ఎగరాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకుని పనిచేసిన పార్టీ బీఆర్ఎస్ అని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి మందగించిందని విమర్శించారు.

తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి మంజూరు చేయించిన పనులను సైతం ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయలేని పరిస్థితి నెలకొందని అన్నారు. పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రజల్లో మళ్లీ కేసీఆర్ రావాలనే ఆకాంక్ష వ్యక్తమవుతోందని తెలిపారు. మారుమూల ప్రాంతాలకు చెందిన కుటుంబాలు సైతం అధికార పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరడం ఇందుకు నిదర్శనమన్నారు.

### కార్యకర్తలకు అండగా ఉంటా

పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. రానున్న రెండేళ్లలో ప్రతి బీఆర్ఎస్ కుటుంబ సభ్యుడికి అండగా ఉంటానని చెప్పారు. పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురిచేస్తే, భవిష్యత్తులో తగిన విధంగా సమాధానం చెబుతామని హెచ్చరించారు.

### పలువురు నాయకులు, కార్యకర్తల హాజరు

కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాశ్‌రావు, సంక ప్రసాద్, కలపాల బాబురావు, ఉప సర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ నారం రాజ్‌శేఖర్, సంకుల స్వరూప, శ్రీదేవి, ఏలేటి పార్వతి, కలపాల సురేష్, ఆసిఫ్, ఆరేపల్లి రాంబాబు, చిప్పనపల్లి శ్రీను, ధర్మా, లింగంకుంట కృష్ణ, బుజ్జిబాబు, అలా లింగేశ్వరరావు, ఆకుల శ్రీను, చిన్నంశెట్టి రాంబాబు, వార్డు మెంబర్ సురేష్, నారాయణ, జజ్జూరపు రాంబాబు, దుర్గారావు, నార్లపాటి వెంకన్నబాబు, నందికొల్ల వెంకన్నబాబు, తుంపాటి రమేష్, నార్లపాటి వెంకటేశ్వరరావు, దిలీప్, అమీర్, నార్లపాటి బన్ను, నార్లపాటి ప్రదీప్, నాగు, ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు రూ.8,300 కోట్లకు పైగా..

- ఎలాన్ మస్క్ సంపదలో ఊహించని పెరుగుదల..



ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా కొనసాగుతున్న ఎలాన్ మస్క్ సంపద గత ఏడాది కాలంలో అసాధారణంగా పెరిగింది. 2025 జులై నుంచి 2026 జులై మధ్య ఆయన సంపద ఏకంగా 319.5 బిలియన్ డాలర్లు పెరిగిందని ఒక నివేదిక వెల్లడించింది. అంటే సగటున రోజుకు సుమారు 875 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8300 కోట్లు) చొప్పున సంపద పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి ఎలాన్ మస్క్ సంపద ప్రధానంగా టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి సంస్థల్లో ఆయనకు ఉన్న వాటాల విలువతో ముడిపడి ఉంటుంది. గతేడాది కాలంలో ఈ కంపెనీల మార్కెట్ విలువల్లో భారీ పెరుగుదల చోటుచేసుకోవడంతో మస్క్ నికర సంపద కూడా వేగంగా పెరిగింది. ముఖ్యంగా స్పేస్‌ఎక్స్ ఐపీవో మస్క్ సంపదను సరికొత్త స్థాయికి తీసుకెళ్లింది స్పేస్ ఎక్స్ ఓపీవోకు అంచనాలకు మించిన డిమాండ్ రావడంతో మస్క్ సంపద ట్రిలియన్ డాలర్లను దాటింది. అయితే ఆ తర్వాత ఆ షేర్లపై అమ్మకాల ఒత్తిడి కారణంగా మస్క్ సంపద కూడా భారీగా తగ్గింది. మస్క్ తర్వాత, డెల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మైఖేల్ డెల్ అతి ఎక్కువ సంపదను పోగేసిన వ్యక్తిగా నిలిచారు. 2025 జులై నుంచి 2026 జులై మధ్య డెల్ తన సంపదకు 107.6 బిలియన్ డాలర్లను జోడించారు.

## జీఎల్‌పీ-1 మందులను వాడడం ఆపేశారా.. అయితే ఇంకా ఎక్కువ బరువు పెరుగుతారట..

అధిక శరీర బరువు కారణంగా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. దీంతో చాలా మంది శరీర బరువును తగ్గించుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిలో బరువు తగ్గే ఇంజెక్షన్ లను వాడడం కూడా ఒకటి. ఇవి బరువు తగ్గడంలో చాలా సహాయపడతాయి. సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి మందులు ఆకలిని తగ్గిస్తాయి. పొట్ట ఖాళీ అవ్వడాన్ని తగ్గిస్తాయి. జీవక్రియ నియంత్రణను మెరుగుపరుస్తాయి. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. అయితే ఈ మందుల వాడకం ఆగిన తరువాత ప్రయోజనాలు త్వరగా తగ్గుతాయని కొత్త పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

### మొదటి సంవత్సరంలో మళ్లీ బరువు పెరుగుదల..

ఈ మందులు వాడడం ఆపిన తరువాత చాలా మంది త్వరగా బరువు తిరిగి పొందుతారని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. చికిత్స ఆపేసిన తరువాత మొదటి సంవత్సరంలోనే కోల్పోయిన బరువులో ఎక్కువ భాగాన్ని తిరిగి పొందుతారని, ఊబకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధిలా ప్రవర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## మైనారిటీలకు పెళ్లి పత్రికలు అందించిన జావీద్ పటేల్




మద్నూర్ / ఆగస్టు10( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ శాసన సభ్యుడు తోట లక్ష్మి కాంతారావు కూతురు వివాహ రిసిప్షన్ పత్రికలను కాంగ్రెస్ పార్టీ మైనారటి నాయకుడు జావీద్ పటేల్ పంపిణి చేశారు. సోమవారం రోజున మద్నూర్ కేంద్రానికి చెందిన ముస్లిం ( మైనారిటీ)లకు వారి ఇంటింటికి వెళ్లి పంపిణి చేశారు. జావీద్ పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాంతారావు కూతురు వివాహ రిసిప్షన్ కు ప్రతి ఒక్కరు హాజరై పెళ్లి వధువు, వరుడికి ఆశీర్వదించాలని కోరారు. వివాహ రిసిప్షన్ కార్యస్థలం కందర్ పల్లి వద్దా ఉన్నాటువంటి డి.బి.యల్. స్థలంలో తేది 16-08-2026 ఆదివారం రోజున వివాహ రిషప్షన్ ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు వివాహ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. ముస్లిం మైనారిటీలు కూడా ఎమ్మెల్యే కాంతారావు కుటుంబ సభ్యుల యొక్క  రిసిప్షన్ కు తప్పకుండా హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.

## మహేశ్ బాబు ఎఐ వీడియో షేర్ చేసి వంగా కృష్ణ డైలాగ్ మహేశ్ పలికినట్లుగా క్రియేషన్

ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షేర్ చేసిన మహేశ్ బాబు ఏఐ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. సూపర్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా అందరూ విషెస్ చెప్పగా.. సందీప్ ఓ ఏఐ వీడియోతో శుభాకాంక్షలు తెలిపారు. దీనికి మహేశ్ కూడా ఫిదా అయ్యారు. దివంగత లెజండరీ నటుడు కృష్ణ 'కిరాయి కోటిగాడు' సినిమాలో చెప్పిన ఐకానిక్ డైలాగ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సందీప్ రీక్రియేట్ చేశారు. ఈ వీడియోతో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాపై గతంలో జరిగిన చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో ప్రచారం పొందిన 'డెవిల్' ప్రాజెక్ట్‌పై సందీప్ హింట్ ఇచ్చారా అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక తనకు బర్త్‌డే విషెస్ చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మహేశ్ పోస్ట్ పెట్టారు. 'వారణాసి' తనకెంతో ప్రత్యేకమైన చిత్రమని పేర్కొన్నారు. ఆ సినిమా విడుదల కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. అభిమానులంతా గర్వపడేలా 'వారణాసి' ఉంటుందన్నారు.

## ఇంద్రపుత్రగా కిరణ్ అబ్బవరం




యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. ఇటీవల ఆయన నటించిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి రెస్పాన్స్ అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా సత్తా చాటుతోంది. ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న కిరణ్.. మరోవైపు భారీ స్థాయిలో తెరకెక్కనున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కిరణ్ అబ్బవరం ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్ భాగస్వామ్యంతో ఓ భారీ బ్జడెట్ మైథలాజికల్ సినిమాలో నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్మాత్మక చిత్రానికి 'ఇంద్రపుత్ర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌ను అధికారికంగా ప్రకటిస్తూ చిత్ర బృందం ఆసక్తిని పెంచింది. పేరు చూస్తేనే ఇది పురాణ, ఇతిహాస నేపథ్యంతో రూపొందనున్న భారీ చిత్రమనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమాతో శ్రీకాంత్ పుప్పాల దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఆయన గతంలో 'కాంతార చాప్టర్ 1' చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ అనుభవాన్ని ఇప్పుడు తన తొలి దర్శకత్వ చిత్రానికి ఉపయోగించుకోనున్నారు. భారీ విజువల్స్, పురాణ నేపథ్యం, విభిన్నమైన కథాంశంతో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. 'ఇంద్రపుత్ర' రెగ్యులర్ షూటింగ్‌ను అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌ను పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు.ఈ సినిమా కేవలం ఒక కథతో ముగిసిపోయే ప్రాజెక్ట్ కాదని తెలుస్తోంది. మేకర్స్ రూపొందించనున్న మైథలాజికల్ యూనివర్స్‌లో 'ఇంద్రపుత్ర' మొదటి అధ్యాయంగా ఉండబోతున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా తర్వాత ఇదే ప్రపంచంలో మరిన్ని కథలు, పాత్రలతో సినిమాలు తెరకెక్కించే అవకాశం ఉంది. ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, జీ స్టూడియోస్‌తో కలిసి నిర్మాణ బృందం భారీ స్థాయిలో రూపొందిస్తోంది. కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రస్తుతం కథ, ప్రీ-ప్రొడక్షన్ పనులను పూర్తి చేసే దిశగా చిత్ర బృందం ముందుకు సాగుతోంది.

# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి





- ఇంటి స్థలాలు, పెన్షన్, ఉచిత విద్యుత్ బకాయిలు చెల్లించాలి
- బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్





భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /ఆగస్టు 10/అక్షరం న్యూస్ :-రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక రజక రక్షణ చట్టం తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం అశ్వారావుపేట మండల రజక సంఘం అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో రజక కుటుంబాల ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.. ఆగస్టు 9 నుంచి సెప్టెంబర్ 26 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో రజక కుటుంబాలను కలిసి వారి సమస్యలు, వృత్తి పరిస్థితులు, జీవన స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ఆధారంగా ప్రత్యేక నివేదిక రూపొందించి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగానికి అందజేస్తామన్నారు.

### ఇంటి స్థలాలు, ఇళ్లు కేటాయించాలి

స్థలం లేని ప్రతి రజక కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించాలని, ఇందిరమ్మ ఇళ్ల రెండో దశలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రజకులకు ప్రకటించిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వృత్తిదారులకు భరోసా కల్పించాలన్నారు.

### వృత్తి భద్రత కల్పించాలి

ప్రభుత్వ శాఖలు, ఆసుపత్రులు, దేవాలయాలు, పోలీస్ స్టేషన్లలో రజకులకు కేటాయించిన ఉద్యోగాలను రజకులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రజకుడికి రూ.5 లక్షల ఆరోగ్య భీమా, 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్, బీసీ-ఏ వర్గీకరణలో జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.

### దాడులను అరికట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రజకుల రక్షణకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.

### బీసీ హామీలు అమలు చేయాలి

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన రజక యువతకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం, ప్రతి జిల్లాలో మోడరన్ ధోబిఘాట్లు, బీసీ సంక్షేమానికి నిధులు వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో లక్ష్మణ్, బుక్కురి బుచ్చిబాబు, గాడిచర్ల శ్రీను, అల్లాడి ఆదినారాయణ, పల్లంటి రాంసాయి, శ్రావణి, జ్యోతి, మాధురి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.ఇది ప్రింట్‌కు నేరుగా పంపించగల ఫైనల్ కాపీ.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో కదం తొక్కిన ప్రజలు అశ్వారావుపేటలో జైల్ భరో

- కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా భారీ నిరసన
- రైతు, కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్.. బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో





భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /ఆగస్టు 10/అక్షరం న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో అశ్వారావుపేట మండల కేంద్రంలో సోమవారం చేపట్టిన 'జైల్ భరో', రాస్తారోకో కార్యక్రమం ఉధృతంగా సాగింది. అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 300 మందికి పైగా రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### విదేశీ దిగుమతులను అడ్డుకోవాలి

ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు గోకినపల్లి ప్రభాకర్, కొక్కిరపాటి పుల్లయ్య, గన్నిన రామకృష్ణ, తుమ్మ రాంబాబు తదితరులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పేరుతో జీరో సుంకాలతో విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను దేశంలోకి భారీగా దిగుమతి చేస్తోందని ఆరోపించారు. దీనివల్ల దేశీయ రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

### విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించాలి

రైతులపై భారం మోపే విద్యుత్ సవరణ బిల్లు--2025ను వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న మార్పులు రైతులు, సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు.

### ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.

### నాలుగు లేబర్ కోడ్స్‌ను వెనక్కి తీసుకోవాలి

కార్మికులు అనేక పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురావడం సరికాదని నాయకులు అన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### పలువురు నాయకులు, ప్రజాప్రతినిధుల హాజరు

ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహ కార్యదర్శి పిట్టల అర్జున్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడితి చిరంజీవి, కె. నరసింహారావు, సీపీఐ-ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, సోడెం కన్నారావు, నార్లపాటి చిలకారావు (టీయూసీఐ) పాల్గొన్నారు.


కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ, బండారి శ్రీను, దర్ముల్ల శ్రీరాములు, ఏఐపీకేఎంఎస్‌కు చెందిన కంగాల వెంకటేష్, సీసం రాము, ముల్లగిరి గంగరాజు, గడ్డం సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు కారం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచుల సంఘీభావం

స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు కూరం దుర్గ (నందిపాడు), బాడిస లక్ష్మణ్ రావు (కావడిగుడ్ల), సోడెం చిన్న గంగమ్మ (కోయ రంగాపురం), మడివి దుర్గారావు, వగేల అర్జున్, కంగాల భూలక్ష్మి, కుంజా అర్జున్, కారం మల్లేష్, కంగాల వెంకటేష్ తదితరులు నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.



# ఐపీఎల్ ట్రేడింగ్‌లో హార్దిక్ పాండ్యా హవా..



ఐపీఎల్ ట్రేడింగ్ విండోలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా పేరు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ నుంచి పాండ్యాను తమ జట్టులోకి తీసుకునేందుకు చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. లక్నో సూపర్ జెయింట్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు కూడా ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు పెద్దగా చర్చలు జరగలేదట. గుజరాత్ టైటాన్స్ జట్టును మొదటి సీజన్లోనే విజేతగా, రెండో సీజన్లో రన్నరప్‌గా నిలబెట్టిన హార్దిక్ పాండ్యా, ముంబై ఇండియన్స్‌లో మాత్రం స్థిరమైన ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మూడు సీజన్లలో ఒకేసారి ప్లే ఆఫ్స్ చేరాడు. కానీ ఫాస్ట్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా, టీమ్‌కు మంచి బ్యాలెన్స్ తెచ్చే లీడర్‌గా ఐపీఎల్‌లో అతడికి మంచి డిమాండ్ ఉంది. అందుకే ఫ్రాంచైజీలు హార్దిక్ కోసం పోటీ పడుతున్నాయి. ముంబై ఒకవేళ ట్రేడింగ్ చేసే యోచనలో ఉంటే, ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన అక్షర్ పటేల్‌తో స్వాప్ చేసుకోవచ్చనే చర్చ సాగుతోంది. అక్షర్ రాకతో మంబై స్పిన్ విభాగం బలపడటమే కాకుండా విదేశీ ఆల్‌రౌండర్లపై ఆధారపడటం తగ్గుతుంది. అయితే, తమ స్టార్ ఆల్‌రౌండర్‌కు ప్రతిఫలంగా అగ్రశ్రేణి భారతీయ బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే కోరాలని ముంబై భావిస్తోంది. కేకేఆర్ ఫ్రాంచైజీ కామెరూన్ గ్రీన్‌ను ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. కానీ రాబోయే యాషెస్ సిరీస్ దృష్ట్యా అతని లభ్యతపై అనుమానాలు ఉండటంతో ముంబై సుముఖంగా లేదు. అటు సీఎస్కే విషయానికొస్తే, నూతన ఓవర్సీస్ కోచ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాతే హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై నిర్ణయం తీసుకుంటామని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టం చేశారు. ఐపీఎల్‌లో ఒక ఆనవాయితీ ఉంది, అదేంటంటే -- ట్రేడింగ్ ద్వారా ప్రత్యర్థి జట్లను బలంగా మార్చకూడదు. పాండ్యా ఫామ్ అంత గొప్పగా ఏమీ లేనప్పటికీ, అతడు వేరే జట్టులోకి వెళ్తే ఆ జట్టు అత్యంత ప్రమాదకరంగా మారుతుందని ముంబై ఇండియన్స్‌కు తెలుసు. అందుకే వేరే జట్టును బలోపేతం చేసే కంటే, తమ జట్టుకు గరిష్ట ప్రయోజనం చేకూరే ప్రతిపాదన వస్తేనే పాండ్యాను వదులుకోవాలని ముంబై భావిస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని సీఓఈలో ఫిట్‌నెస్ సాధిస్తున్న హార్దిక్, తన భవిష్యత్తుపై ముంబై నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాడు!

# వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..

### భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు



శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్స్‌లు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్స్‌లు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీయగా.. గుర్నూర్ బ్రార్(2/37), రవీంద్ర జడేజా(2/33) రెండేసి వికెట్లు తీసారు. దాంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని భారత్ ముందు 207 పరుగుల లక్ష్యం నమోదైంది.

## సెపక్‌తక్రాలో భారత్‌కు కాంస్యం



ఢిల్లీ: భారత సెపక్‌తక్రా జట్టు ప్రతిష్టాత్మక వరల్డ్ చాంపియన్‌షిప్స్ (కింగ్స్ కప్)లో కాంస్యం సాధించింది. బ్యాంకాక్‌లో జరిగిన 39వ ఎడిషన్‌లో టోర్నీ క్వాడ్రంట్ ఈవెంట్‌లో భాగంగా హోరాహోరీగా సాగిన సెమీస్‌లో భారత్.. 1-2 (15-9, 9-15, 9-15) తేడాతో థాయ్‌లాండ్ చేతిలో ఓడి కాంస్యంతో సరిపెట్టుకుంది. త్వరలో జరుగబోయే ఆసియా క్రీడల్లో ఈ గేమ్ కూడా ఉన్నందున భారత్‌కు ఈ విజయం ఉత్సాహాన్నిచ్చేదే. ఈ టోర్నీ గ్రూప్ దశలో భారత్.. శ్రీలంక, వియత్నాం, పాకిస్థాన్, ఇరాక్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. వాలీబాల్‌ను పోలి ఉండే ఈ ఆటలో సాధారణంగా ముగ్గురు ప్లేయర్లు ఆడతారు. చేతులను ఉపయోగించకుండా తల, చాతి, కాళ్లతో బంతిని ఆడాల్సి ఉంటుంది. కానీ, క్వాడ్రంట్ విభాగంలో నలుగురు ఆటగాళ్లు పోటీ పడతారు.

## రిషభ్ పంత్ విలక్షణ ప్రవర్తన..



భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదు. తన బ్యాటింగ్‌తోనే కాకుండా చేష్టలతోనూ అతడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. తాజాగా శ్రీలంక లెవెన్‌తో జ రిగిన వార్మప్ మ్యాచులోనూ అదే జరిగింది. కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ తన బ్యాటింగ్ శైలితోనే కాక, ఫుట్‌బాల్ నైపుణ్యాలతోనూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే పెవిలియన్ చేరిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలో అత్యంత జాగ్రత్తగా ఆడాడు. ఎంతలా అంటే.. మొదటి 21 బంతుల వరకు పరుగుల ఖాతానే తెరవలేదు. ధాటిగా ఆడే పంత్ ఇలా సుదీర్ఘంగా డిఫెన్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఆశ్చర్యపోయాడు. అయితే క్రీజులో కుదురుకున్నాక పంత్ తన అసలు రూపాన్ని బయటకు తీశాడు. శ్రీలంక బౌలర్లు కేశవ నువంత, దిలుమ్ సుదీరల బౌలింగ్‌లో విరుచుకుపడుతూ మూడు భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. పంత్ సిక్సర్ల హోరును అడ్డుకోవడానికి స్పిన్నర్ సుదీర వైడ్ లెగ్ స్టంప్ దిశగా బంతులు వేయడం ప్రారంభించాడు. అయితే ఆ బంతులను వదిలేయకుండా, పంత్ తన కాళ్లతో ఫుట్‌బాల్ ప్లేయర్‌లా బంతిని వెనక్కి తన్నుతూ విన్యాసాలు చేశాడు. పంత్ చేసిన ఈ క్రేజీ పని చూసి మైదానంలోని ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించి గాలే టెస్టుకు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లు శ్రమించినప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. ఆగస్టు 15న గాలే వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

## కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

### స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్

ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరఫున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరఫున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఏ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరఫున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.

## టోబీ అల్బర్ట్ సిక్సర్ల విధ్వంసం

ఇంగ్లాండ్‌లో జరుగుతున్న మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లో హాంప్‌షైర్ బ్యాటర్ టోబీ అల్బర్ట్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. మైదానంలో నాన్‌స్టాప్‌గా విరుచుకుపడిన అతను వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాది క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. 21 పరుగుల వద్ద క్యాచ్ డ్రాప్ అయి లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుని కేవలం 37 బంతుల్లోనే 86 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి హాంప్‌షైర్ జట్టుకు భారీ స్కోరు అందించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609